
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

జగిత్యాల
జిల్లా వార్తలు
5★★
సోమవారం 26 ఆగస్టు 2024

బఫర్ జోన్ ఆక్రమణలపై దృష్టి సారించాలి 8లో..

మెట్‌పల్లిలో పోలీసుల ముమ్మర తనిఖీలు 8లో..

మెట్‌పల్లి పట్టణంలోని దుబ్బవాడలో ఈ నెల 13వ తేదీన తన అక్కతో కలిసి కిరాణ కొట్టుకు వెళ్లిన శివ అనే బాలుడ్ని గుర్తు తెలియని వ్యక్తి కిడ్నాప్ చేశాడు. బాధిత కుటుంబ సభ్యులు డయల్ 100కు ఫిర్యాదు చేశారు. స్పందించిన స్పెషల్ పార్టీ సిబ్బంది బృందాలుగా ఏర్పడి సీసీ కెమెరాల పుటేజీల ఆధారంగా కేవలం 18 గంటల వ్యవధిలోనే నిందితుడిని పట్టుకున్నారు. బాలుడిని తల్లిదండ్రుల చెంతకు చేర్చారు.

జగిత్యాల రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ధరూర్ కెనాల్ దగ్గర కొడిమ్యాల మండలం కొండాపూర్‌కు చెందిన ఓ వృద్ధురాలు ఎస్సారెస్పీ కాకతీయ కాలువలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించి అక్కడే ఉన్న పలువురు చిరు వ్యాపారులు వెంటనే డయల్ 100కు కాల్ చేశారు. పరిసరాల్లో విధులు నిర్వహిస్తున్న బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్ సంఘటన స్థలానికి కేవలం రెండు నిమిషాలలో వెళ్లి వృద్ధురాలిని కాపాడారు.

జగిత్యాల బుడిగజంగాల కాలనీ ప్రాంతానికి చెందిన ఓ యువతి వివాహం జరగడం లేదని జీవితంపై విరక్తితో మల్యాల రైల్వే స్టేషన్ సమీ పంలో ఆత్మహత్య చేసుకుంటున్నానని తన సోదరునికి ఫోన్ చేసి చెప్పిం ది. వెంటనే యువతి సోదరుడు డయల్ 100కు కాల్ చేసి పరిస్థితి నివివరించాడు. స్పందించిన పోలీసులు ఫోన్ లొకేషన్ ఆధారంగా సంఘటన స్థలానికి వెళ్లి యువతిని కాపాడి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సదరు యువతికి కౌన్సెలింగ్ నిర్వహించి తల్లిదండ్రులకు అప్పగించారు.

100 సమస్యకు తక్షణ పరిష్కారం



జగిత్యాల, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరిం చేందుకు పోలీస్‌శాఖ ప్రవేశపె ట్టిన డయల్ 100 సత్ఫలితాలు ఇస్తోంది. దాదాపుగా ప్రతి ఫిర్యాదుపై త క్షణమే స్పందిస్తున్నారు. దీంతో క్షణాల వ్యవధిలో బాధితులకు న్యాయం జ రుగుతోంది. ఎక్కువ సంఖ్యలో మహిళలకు సంబంధించిన అంశాలపై ఫిర్యాదులు వస్తుండటంతో షీటీమ్స్‌కు అనుసంధానం చేస్తూ నూతనంగా క్యూఆర్ కోడ్‌ను అమలుకు పోలీస్ శాఖ శ్రీకారం చుట్టింది. ఎలాంటి సమస్య వచ్చినా...మహిళలు వెంటనే పోస్టర్‌పై ఉన్న బార్ కోడ్‌ను స్కాన్ చేస్తే చాలు సమాచారం వెంటనే పోలీసులకు చేరుతుంది. అవసరమైన సా యం అందిస్తారు. జిల్లా వ్యాప్తంగా డయల్ 100కు గడిచిన 2023 సంవత్సరంలో 24,091 కాల్స్, 2024 సంవత్సరంలో ఇప్పటివరకు 18,397 కాల్స్ వచ్చాయంటే ఏ మేరకు ప్రజలు వినియో గించుకుంటు న్నారో తెలిసిపోతోంది.

● ఫోన్ వచ్చిన 5 నిమిషాల్లోనే...

అత్యవసర సమయంలో కాని, ఆపద వచ్చిన సమయంలో కాని, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఒక్క ఫోన్ కాల్ చేస్తే సరిపోతుందని, అన్ని తా మై చూసుకుంటామని పోలీసులు చెప్పుకొస్తున్నారు. అందుకు అనుగు ణంగా 100 డయల్ చేసిన వెంటనే పోలీసులు స్పందిస్తున్నారు.

● ఎక్కువ ఫోన్ కాల్స్ ఇలాంటివే...

ప్రతిరోజూ ఎక్కడో ఒక చోట ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వాటిపై అత్యధికంగా డయల్ 100కే ఫోన్ చేస్తుంటారు. దీనికి తోడు భౌతి క దాడులు, భూ తగాదాలు, ఆస్తుల ధ్వంసం, బెదిరింపులు, ఆత్మహ త్య లు, చోరీలు, అనుమానిత గుర్తుతెలియని మృతదేహాలు, దంపతుల గొడ వలు, న్యూసెన్స్ కాల్స్, కుటుంబ కలహాలు, మహిళల వేధింపులు, కిడ్నాప్ లు, కనిపించకుండా పోవడం తదితర వాటిపై ఫోన్లు వస్తుంటాయి. అయి తే డయల్ 100కు పలువురు తప్పుడు ఫిర్యాదులు చేయడం, ఒకే సంఘ టనపై పదే పదే కాల్స్ చేయడం కొంత ఇబ్బందికరంగా మారినట్లుగా పలువురు పోలీసు అధికారులు అంటున్నారు.

ముందు గా ఫోన్‌కాల్ వెళ్లిన తర్వాత కంట్రోల్ రూంకు, అక్కడి నుంచి సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందుతుంది. వెంటనే స్టేషన్ ఎస్‌హెచ్‌వో వి వరాలు తీసుకుని క్షణాల్లో సంఘటన స్థలానికి చేరుకుంటున్నారు. ఫిర్యా దుపై ఏం చేశారు.. అనే సమాచారం ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా పక్కా వ్యవస్థను రూపొందించారు. ఇక డయల్ 100 విషయంలోనూ ఉన్నతాధి కారుల నిఘా కూడా ఎక్కువగానే ఉంటుంది. ప్రతి సమీక్ష సమావేశంలో డయల్ 100కు సంబంధించిన కేసులపై స్పందన తీరు పైనే సమీక్ష నిర్వ హించడం, శిక్షణ ఇస్తుండడం వంటివి చేస్తున్నారు.

● అనుబంధంగా షీటీమ్స్ క్యూఆర్ కోడ్...

జిల్లాలో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ద్వారా మహిళలు తమ సమ స్యలను పోలీసులకు నేరుగా తెలియజెప్పడానికి సరికొత్త విధానం అమలు లోకి వచ్చింది. గతంలో పోలీసు శాఖ మహిళల కోసం నీనేస్తం, కాంప్లేంట్ బాక్స్‌ను ఏర్పాటు చేయించారు. ప్రతి గ్రామం, ప్రధాన కూడళ్లు, ప్రభుత్వ కార్యాలయాల్లో వాటిని పెట్టి మహిళలు బాక్స్‌లో వేసిన ప్రతి ఫిర్యాదును స్వయంగా పరిశీలించి పరిష్కరానికి కృషి చేస్తూ..వచ్చారు. ప్రస్తుతం అది మరుగున పడగా...తాజాగా క్యూఆర్ కోడ్ ద్వారా మరింత వేగంగా ఫిర్యాదు పోలీసులకు చేరుతోంది.

● మహిళలు చేయాల్సింది ఇలా...

తెలుగు, ఇంగ్లీష్, ఊర్దూ మూడు భాషల్లో రాసిన పోస్టర్‌ను ఆర్టీసీ బ స్సులు, రైల్వే స్టేషన్, సినిమా హాల్స్, విద్యాలయాలు, ముఖ్య కూడళ్లు తది తర ప్రాంతాల్లో అతికిస్తున్నారు. దానిపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను ఎవరైనా బాధిత మహిళ స్కాన్ చేస్తే..వెంటనే తెలంగాణ పోలీసులకు సంబంధిం చిన లింక్ వస్తుంది. దాన్ని క్లిక్ చేస్తే పేరు, లొకేషన్ ఇతర వివరాలు పూ రించి సబ్మిట్ చేయాలి. వెంటనే షీటీమ్ సాఫ్ట్‌వేర్ ఐటీ విభాగానికి చేరు తుంది. అక్కడ నిరంతరం నిఘాలో ఉన్న సిబ్బంది ఆన్‌లైన్ అప్లికేషన్‌ను లొకేషన్ ఆధారంగా సంబంధిత పోలీసులకు చేరుతుంది. తక్షణమే అవస రమైన సాయం అందుతుంది.

- డయల్ '100' కు విస్తృతంగా ఫోన్ కాల్స్
- వేగంగా గమ్య స్థానాలకు చేరుకుంటున్న పోలీసులు
- మహిళల ఫిర్యాదులకు క్యూఆర్ కోడ్
- క్షణాల వ్యవధిలో బాధితులకు న్యాయం

డయల్ 100 కాల్ ద్వారా కిడ్నాప్ కేసు చేధించాం

- నిరంజన్ రెడ్డి, సీఐ, మెట్‌పల్లి



పోలీసు శాఖ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న డయల్ 100కు వచ్చిన కాల్ ఫిర్యాదు అనంతరం మెట్‌పల్లిలో ఓ బాలుడి కిడ్నాప్ సంఘటనపై నమో దైన కేసును కేవలం 18 గంటల్లో చేధించాము. సకాలంలో ఫిర్యాదు చేయ డం వల్ల వెంటనే అప్రమత్తమై అవసరమైన అన్ని విధాల చర్యలు తీసుకు న్నాము. నిందితున్ని పట్టుకోవడంతో పాటు బాలున్ని తల్లిదండ్రుల వద్దకు చేర్చాము. ఇదే కేసులో బాలికల విక్రయ ఉదంతాలు వెలుగులోకి వచ్చా యి. పకడ్బందీగా వ్యవహరించి కిడ్నాప్ కథ సుఖాంతం చేశాం.

సద్వినియోగం చేసుకోవాలి

- అశోక్ కుమార్, ఎస్పీ, జగిత్యాల జిల్లా



ఎలాంటి సమస్యలు వచ్చినా...తప్పకుండా పోలీసులను సంప్రదించాలి. శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా పోలీసులు చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుంది. ప్రమాదాలు, తగాదాలు, వేధింపులు ఎలాంటి ఇబ్బం ది కలిగిన డయల్ 100కు ఫోన్ చేయాలి. మహిళల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ స్కాన్ విధానం సద్వినియోగం చేసుకోవాలి. ఫిర్యాదు ఇచ్చిన మహిళల పేర్లు తెలియకుండా, గోప్యంగా దర్యాప్తు చేసి సమస్యలు పరిష్కరిస్తాం. తప్పుడు కాల్స్ చేయకుండా ఉండాలి.

మున్నూరుకాపు జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

హాజరైన ప్రముఖులు



ప్రభుత్వవిప్‌లు, ఎమ్మెల్యేను సత్కరిస్తున్న మున్నూరుకాపుసంఘసభ్యులు

జగిత్యాలరూరల్, ఆగస్టు 25 : జగిత్యాల రూరల్ మండలం తిమ్మాపూర్ శివారులోని బండారి గార్డెన్‌లో మున్నూరుకాపు జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు ప్రము ఖులు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన కార్యవర్గస భ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్, ఎంపీ అర్వింద్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజ య్‌కుమార్, మున్సిపల్ చౌర్‌పర్సన్ ఆడువాల జ్యోతి, బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారా యణరావు, జిల్లా మున్నూరు కాపు సంఘకౌన్సిలర్లు, సర్పంచులు, కులబాం ధవులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ రావు



మాట్లాడుతున్న సత్యనారాయణరావు

కోరుట్ల, ఆగస్టు 25 : స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పైడి పల్లి సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని కటకం సంగయ్య కళ్యాణ భవనంలో పట్టణ బీజేపీ స భ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ రావు పాల్గొన్ని మాట్లాడారు. దేశంలో అన్ని రంగాల అభివృద్ధి దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్నాడని, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకుపోవాలని అన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను విస్తృతంగా ప్రచారం నిర్వహించి గ్రామ పంచాయతీ, మున్సిపల్‌లలో బీజేపీ జెండాను ఎగరవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, పట్టణ, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉండి సేవలు అందిస్తా

మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి

కోరుట్ల రూరల్, ఆగస్టు 25 : రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని మార్కెట్ కమిటి చైర్మన్ పన్నాల అంజిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక విలేకర్లతో అంజిరెడ్డి మాట్లాడారు. కోరుట్ల పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలోని రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అందించే పథకాలను అందేవిధంగా అధికారులు, పార్టీ శ్రేణులతో కలిసి పని చేస్తానని తెలిపారు. కార్యవర్గ సభ్యుల సహకారంతో మార్కెట్ యార్డులో మౌలిక వసతుల కల్పనపై స్థానిక నాయకుల సహకారంతో ముందుకు వెలుతానన్నారు. మార్కెట్ యార్డు అన్ని రంగాల అభివృద్ధి చేందే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసువెళ్లి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తన ఎంపికకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

మల్యాల, ఆగస్టు 25: మల్యాలలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఆదివారం మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ముస్కు జైపా ల్ రెడ్డి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సీజనల్ వ్యాధులు, జ్వర పరీక్షలు జరిపారు. రక్తహీనత గల వారికి మందులు అందజేశారు. విద్యార్థులు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. జ్వరాలు ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆయన వెంట మల్యాల ప్రాథమిక ఆసుపత్రి వైద్య సిబ్బంది, కేజీబీవీ అధ్యాపకులు పాల్గొన్నారు.

బాధితులకు భరోసా కల్పించాలి

డీఎస్పీ రఘు చందర్



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న డీఎస్పీ

బుగ్గారం, ఆగస్టు25: వివిధ సమస్యల పరిష్కారానికి పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పోలీసులు భరోసా కల్పించాలని డీఎస్పీ రఘు చందర్ కోరారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఆదివారం బుగ్గారం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పోలీస్ సిబ్బంది పని తీరు ఆరాతీశారు. స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాలు, వివిధ రికార్డులు పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసులు ప్రజలతో స్నేహ పూర్వరంగా మెలగాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసే వారితో కఠినంగా మెలగాలని సూచించారు. సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గంజాయి నిర్మూలనకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి, ఎస్సై శ్రీధర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సేవా భారతి సేవలు మరింత విస్తరించాలి

ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్



భవనాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

జగిత్యాల అర్బన్, ఆగస్టు 25: సేవా భారతి సేవలు మరింత విస్తరించాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. వాల్మీకి ఆవాసం సేవా భారతి భవనాన్ని అతిథుల చేతుల మీదుగా ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా ఈ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అన్ని రంగాల్లో వాల్మీకి ఆవాస విద్యార్థులు ముందున్నారని కొనియాడారు. సంస్థ రానున్న కాలంలో అనేకమంది విద్యార్థులను పెద్దస్థాయిలో చేరే విధంగా పునాది వేస్తుందని విశ్వసిస్తున్నామన్నారు. లీజు గడువు పెంచేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ ఇంతటి భవనం నిర్మాణం వెనుక ఎందరో శ్రమ, త్యాగం ఉందన్నారు. క్రమశిక్షణ, సమయపాలన, జాతీయ భావన, సేవాదృక్పతంతో ఈ సంస్థ పనిచేయడం అభినందనీయమన్నారు. ఏ అవసరం ఉన్నా ప్రభుత్వం తరుపున అందించేందుకు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రముఖుల ఆలోచనల మేరకు 1992లో ప్రారంభమైన ఈ ఆవాసం ఆవాసంలేని పిల్లలకు ఇదోక ఆవాసంగా నిలిచిందన్నారు. ఈ పాఠశాల, ఆవాసంలో చదివిన వారి నుంచి అనేక మంది వివిధ హోదాల్లో స్థిరపడిపోయారన్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ వాల్మీకి ఆవాసం సేవాసమితి భవనం కేవలం నిరుపేద వర్గాలకు బోధన సదుపాయానికే కాకుండా, నైతికవిలువలతో కూడిన విద్యా బోధన అందించే సంస్థ అన్నారు. అనంతరం పొన్నాల గార్డెన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని వక్తలు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘ్‌చాల్ భీమనాతి శంకర్, రాష్ట్రీయ సేవాసమితి అధ్యక్షుడు పన్నాలాల్ భన్సాలి, ఎక్కా చంద్రశేఖర్, బల్దియా చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోగ శ్రావణి, రాష్ట్ర నాయకులు పడాల తిరుపతి, వాల్మీకి ఆవాసం అధ్యక్షులు జిడిగె పురుషోత్తం, ఆధ్యాత్మికవేత్త శ్రీమాన్ నంబి వేణు గోపాలాచార్య కౌశిక, ఆవాస కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహిళలు రాణించాలి



ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గం

రాయికల్, ఆగస్టు 25: ఆర్యవైశ్య మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు లింబాద్రి అన్నారు. ఆదివారం రాయికల్ పట్టణంలో పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం నూతన ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు లింబాద్రి మాట్లాడుతూ మహిళలు ఇంటికి పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. సంఘ పటిష్ఠత కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ రమాదేవి, కౌన్సిలర్ అనురాధ, రాయికల్ పట్టణ అధ్యక్షుడు కూరగాయల రవి, మండల అధ్యక్షుడు గంప ఆనందం, మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు, రాష్ట్ర నాయ కులు కట్కం రాజేష్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలు జిల్లాల లావణ్య, ప్రధాన కార్యదర్శి సిద్ధం శెట్టి స్వప్న, కోశాధికారి అయితె మాధవి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

జ్వర పీడితులకు మెరుగైన వైద్యం అందించాలి

జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్



రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా ఉప వైద్యాధికారి

వెల్గటూర్, ఆగస్టు 25: జ్వరంతో బాధ పడేవారికి వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ ఆదేశించారు. ఆదివరాం వెల్గటూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ రికార్డులు పరిశీలించారు. ఆసుపత్రిలో సరిపడా అన్నిరకాల మందులు అందుబాటులో ఉన్నాయా? లేవా? అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ జ్వరంతో బాధపడేవారికి పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. వర్షాకాలంలో దోమలు, ఈగలు వృద్ధి చెందకుండా ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దగుట్టపై ఘనంగా వరదపాశం


వరద పాశం నిర్వహిస్తున్న వేదపండితులు

బీర్‌పూర్, ఆగస్టు 25: మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహా స్వామి ఆల య సమీపంలోని పెద్దగుట్టపైన ఆదివారం వరద పాశం కార్యక్రమాన్ని అత్యం త వైభవంగా నిర్వహించారు. పెద్దగుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామికి ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో స్వామి వారికి ప్రత్యేక పూజ లు, అభిషేకాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగం గా ఆదివారం బీర్‌పూర్ గ్రామంలోని నాయకులు, రైతులు, అర్చకులు ఆయా గ్రామాల ప్రజలు గ్రామ శివారులోని పెద్దగుట్ట వద్దకు కాలినడకతో చేరుకొ ని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ప్రత్యేకమైన వేద మంత్రోచ్చారణలతో ఆయా రకాల తీపి, పిండి పదార్థలతో తయారు చేసిన పాశాన్ని పెద్దగుట్టపై పోసి వర్షాలు ఎక్కుగా కురిసి వరదలు పారేలా చూడు స్వామి అంటూ మొక్కులు చెల్లించు కున్నారు. వరదపాశం నిర్వహణకు, అన్న దానం కార్యక్రమాలకు పలువురు దాతలు తమ వంతుగా ఆర్థిక సహాయ సహకారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్ద సంతోష్, మధుకుమార్, చిన్న సంతోష్ కుమార్, ఆయా గ్రామాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు ద్విచక్రవాహనం మీద పడి వ్యక్తి మృతి


బైక్ మీద పడి మృతి చెందిన గంగాధర్

కథలాపూర్, ఆగస్టు 25 : మండలంలోని గంభీర్‌పూర్‌కు చెందిన గండి గంగాధర్ (50) అనే వ్యక్తిపై ద్విచక్రవాహనం మీదపడి అక్కడికక్కడే మృతిచెందాడు. ఎస్సై నవీన్, గ్రామస్థుల కథనం ప్రకారం గంగాధర్ శుక్రవారం రాత్రి దుకాణానికి వెళ్లి వస్తానని ఇంట్లో నుంచి వెళ్లాడు. ఎంతకూ ఇంటికి తిరిగి రాకపోవడంతో ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదు. గ్రామ శివారుల్లో శనివారం వెతకగా బైక్ మీదపడి మృతిచెంది ఉన్నాడు. భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం పంపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

అంజన్న సేవలో రైల్వే ఏజీఎం


కొండగట్టులో ఏజీఎంకు స్వాగతం పలుకుతున్న అర్చకులు

మల్యాల, ఆగస్టు 25: దక్షిణమధ్య రైల్వే ఏజీఎం ధనుంజయ్ ఆదివారం కొండగట్టు అంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఏజీఎం కుటుంబసభ్యులకు ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలుకగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈవో రామకృష్ణరావు శేషవస్త్రాలతో సత్కరించగా అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఆలయ పర్యవేక్షకులు గుండి హరిహరనాథ్ తదితరులు ఉన్నారు.

ఇంటింటా జ్వర సర్వే

● డెంగ్యూపై వైద్యశాఖ అప్రమత్తం


ఉల్లంపల్లిలో జ్వర సర్వే నిర్వహిస్తున్న వైద్య శాఖ సిబ్బంది

చిగురుమామిడి, ఆగస్టు 25: మండలంలోని ఉల్లంపల్లి గ్రామంలో వైద్యశాఖ సిబ్బంది ఆదివారం ఇంటింటా జ్వర సర్వే నిర్వహించారు. ఉల్లంపల్లి గ్రామానికి చెందిన జనవేని రోహిత్ (10) అనే బాలుడికి డెంగ్యూ పాజిటివ్ వచ్చినట్లు జిల్లా వైద్యాధికారులు మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రానికి ఆదివారం సమాచారం అందించారు. దీంతో వైద్య సిబ్బంది అప్రమత్తమై ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామంలోని అన్ని వార్డులను సందర్శించారు. ఆయా వార్డుల్లో ఉన్న నీటి నిల్వలను తొలగించారు. ఇంటింటా సర్వే చేశారు. వారి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కొంత మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. గ్రామంలో ఒకరికి డెంగ్యూ వచ్చిందన్న సమాచారంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.

గ్రామంలో జ్వరాల బారిన ప్రజలు

గ్రామంలో వారం రోజుల నుంచి కొంత మంది తీవ్రమైన జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేట్ దవాఖనాలకు వెళ్లినా ఫలితం లేకుండా పోతుతందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అందరికీ పరీక్షలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

ఉల్లంపల్లి గ్రామానికి చెందిన జనవేని రోహిత్ అనే బాలునికి డెంగ్యూ వచ్చిందని జిల్లా అధికారులు అధార్ కార్డు ప్రకారం తమకు సమాచారం అందించారని ఏఎన్ఎం ధనలక్ష్మి తెలిపారు. అతను ప్రస్తుతం హుస్నాబాద్‌లో ఉంటున్నాడని తెలిపారు. ప్రజలు భయపడాల్సిన పనిలేదని వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

ఐఐటీ హైదరాబాద్‌ను సందర్శించిన విద్యార్థులు


హైద్రాబాద్‌లోని ఐఐటీ క్యాంపస్‌లో విద్యార్థులు

రామడుగు, ఆగస్టు 25 : మండల కేంద్రంలోని సరస్వతి హైస్కూల్ పాఠశాల విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా ఆదివారం హైద్రాబాద్‌లోని ఐఐటీని సందర్శించారు. ఈ సందర్భంగా ఐఐటీ ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పెద్దిగారి మహేష్ ఐఐటీలోని వివిధ విభాగాలను వివరించారు. ఐఐటీలో జరిగే పరిశోధనల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

యూపీఎస్ పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తున్నాం

● టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పవన్

జగిత్యాల అర్బన్, ఆగస్టు 25: కేంద్ర ప్రభుత్వం శనివారం కేబినెట్ సమావేశంలో ప్రవేశపెట్టిన భాగస్వామ్య పెన్షన్ పథకం(సీపీఎస్) స్థానంలో, కొత్తగా యూనిఫైడ్ పెన్షన్ స్కీం(యూపీఎస్)ను అమలు చేయాలనే నిర్ణయాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని టీఎస్‌సీపీఎస్‌ఇయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పవన్ అన్నారు. 1970 సెంట్రల్ సివిల్ సర్వీసెస్ రూల్స్ ప్రకారం ప్రభుత్వం ఉద్యోగికి ఇచ్చే 50శాతం పెన్షన్ ఇచ్చే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని యూపీఎస్ అంటే ఏకీకృత పెన్షన్ స్కీం కాదని, యూస్‌లెస్ పెన్షన్ స్కీంగా భావిస్తున్నామన్నారు.

ఆయన వెంట సంఘ బాధ్యులు గంగాధరి మహేష్, సతీష్, మహేష్ గౌడ్, శ్రీనివాస్, జనార్థన్, సతీష్, శ్రీనివాస్, మహేష్, విజయ్, రాజేశం, శంకర్, రవి, రాము తదితరులున్నారు.

పాత పెన్షన్ పునరుద్ధరణే పరిష్కారమార్గం

సీపీఎస్ స్థానంలో ఏకీకృత పెన్షన్ పేరిట కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పెన్షన్ విధానంను తాము అంగీకరించబోమని టీఎస్ యూటీఎఫ్ ఉపా ధ్యాయ సంఘ బాధ్యులు తిరుక్కోవెల శ్యాంసుందర్, అంబటి భూమేశ్వర్ స్పష్టం చేశారు. 25 ఏళ్ల సర్వీసు పూర్తిచేసిన ఉద్యోగులకు 50శాతం పెన్షన్ గ్యారంటీ చేస్తున్నట్లు, సర్వీసులో మరణించిన కుటుంబాలకు 60శాతం ఫ్యామిలీ పెన్షన్ ఇస్తామని ప్రకటించినప్పటికీ చందాతో కూడిన పెన్షన్ పథకాన్ని రద్దు చేసే విషయాన్ని ప్రస్తావించకపోవడం విచారకరం అన్నారు. ఐచ్ఛికం అని పేర్కొనడంలోనే అసలు మోసం దాగుందన్నారు. ఒక్క రూపాయి చెల్లించకుండానే సర్వీసును బట్టి 50శాతం పెన్షన్ ఇచ్చే పాత పెన్షన్ విధానాన్నే పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు.

ప్రాజెక్టుల నీటిమట్టం వివరాలు

ప్రాజెక్టు	ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	ఔట్ ఫ్లో (క్యూసెక్కుల్లో)	పూర్తి సామర్థ్యం (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)
శ్రీరాంసాగర్	31,202	3,822	80.5	53.620
ఎల్లంపల్లి	23,091	6,719	20.175	16.967
మిడ్ మానేరు	7,350	6,146	27.54	18.70
ఎల్ఎండి	6,248	212	24.034	6.153

ప్రమాదవశాత్తు రైస్‌మిల్ కార్మికుడి మృతి

తిమ్మాపూర్, ఆగస్టు25: కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్‌లో గల భాస్కర్ రైస్ మిల్లు ప్లాట్ ఫాం పక్కన నిద్రిస్తున్న కార్మికుడు ప్రమాదవశాత్తు వ్యాన్ తగిలి మృతి చెందాడు. ఎల్ఎండి ఎస్సై చేరాలు తెలిపిన వివరాల ప్రకారం.. అలుగునూర్‌లోని భాస్కర్ రైస్ మిల్లు లో కూలీగా పనిచేస్తున్న బీహర్‌లోని చంపారన్ జిల్లా, సిస్విపట్నంకి చెందిన కిషోర్ రాయ్(39) శనివారం అర్ధరాత్రి రైస్ మిల్లు ప్లాట్ ఫాంపై నిద్రిస్తున్నాడు. సూరజ్ అనేవ్యాన్ డ్రైవర్ తన వాహనాన్ని పార్కింగ్ చేసేందుకు రివర్స్ తీసే క్రమంలో ప్లాట్‌ఫాంపై నిద్రిస్తున్న కిషోర్ రాయ్‌ను ఢీకొన్నాడు. ఈ సంఘటనలో కిషోర్ రాయ్‌కు తీవ్రంగా గాయాలు కావడంతో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ధర్మపురి వద్ద పెరిగిన గోదావరి వరద

ధర్మపురి, ఆగస్టు 25: ధర్మపురి వద్ద గోదావరి నది వరద ఆదివారం పెరిగింది. గోదావరి ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు నిండిపోయిన చెరువులు, కుంటలు, వాగుల ద్వారా ప్రవహిస్తున్న నీరు నదిలో చేరుతోంది. దీనికి తోడుగా కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టులోనికి 6,506 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. ప్రాజెక్టు సంబంధిత 3, 1వ నెంబర్ గేట్లు ఎత్తి దిగువ గోదావరి నదిలోకి 3,981 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. సాయంత్రం 5 గంటల వరకు గోదావరి నది నీటి ప్రవాహం వేగంగా కొనసాగుతోంది. దీంతో ప్రస్తుతం గోదావరి నీటి ప్రవాహం పెరిగి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఎగువ వైపు ఉన్న సత్యవతి గుండం నుంచి దిగువ రాయపట్నం వైపు వరద ప్రవాహం వేగంగా కొనసాగుతోంది. ధర్మపురి వద్ద ఉసిరిక వాగు దాటి నీటి ప్రవాహం కొనసాగుతోంది. వాగు దాటి అటు వైపు భక్తులు స్నానాలు చేసేందుకు వెళ్లకుండా వరద ప్రవాహం పెరిగింది. చిన్న గడ్డె నీటిలో మునిగిపోగా, మంచి నీటి బావి నీటిలో మునిగి పోయాయి. మంగళిగడ్డ, సోమవిహార్, మహాలక్ష్మి స్నానఘట్టాలు నీటిలో మునిగి పోయాయి. గోదావరి నదీ తీరాన గల ఆరెపల్లి, దొంతాపూర్, మగ్గిడి, జైనా, రాజారం, దమ్మన్నపేట, ధర్మపురి, తిమ్మాపూర్, బూరు గుపల్లె, రాయపట్నం గ్రామాలకు ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.


ధర్మపురి వద్ద స్నానఘట్టాలు ఆనుకుని ప్రవహిస్తున్న గోదావరి

చికిత్స పొందుతూ మహిళ మృతి

మానకొండూర్, ఆగస్టు 25 : మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన చుక్క లచ్చమ్మ (50)అనే మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి.. లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన లచ్చమ్మ శనివారం తన పశువులకు మేత వేయడానికి గడ్డి వాము దగ్గరికి వెళ్లి దానిపై ఉన్న కవర్‌ను తీస్తుండగా విషపురుగు కాటు వేసింది. దీంతో గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందిందని కుమారుడు రమేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సదన్‌కుమార్ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

జమ్మికుంట రూరల్, ఆగస్టు 25: జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను ఆదివారం పోలీస్‌లు పట్టుకున్నారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేక పోవడంతో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్ మల్లేష్, యాజమాని కమల్‌కుమార్‌లపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వరంగంటి రవి తెలిపారు.

● వీణవంక: మండలంలోని మామిడాలపల్లి గ్రామంలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి పత్రలు లేకుండా అక్రమంగా మానేరు ఇసుక తరలిస్తున్న టాక్టర్‌ను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మానకొండూరు మండలం ఊటూరు గ్రామనికి చెందిన టాక్టర్ డ్రైవర్ సింగారపు వేణు ప్రసాద్, ఓనర్ సింగారపు రాజలింగంపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కటిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

మంత్రాల పేరుతో మోసం చేసిన వారిపై కేసు

వీణవంక, ఆగస్టు 25: మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామానికి చెందిన నల్ల శ్రీనివాస్‌రెడ్డి ఇంటికి శని పట్టిందని శని దోషం పోవాలంటే తమకు తొమ్మిది వేలు ఇవ్వాలని తాయత్తుల పేరిట తమను మోసం చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన బాలరాజు, గంధం రాజు, పైత్యం చందులు గ్రామాల్లో తిరుగుతూ తాయత్తులు కడుతూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. హిమ్మత్‌నగర్‌లో శ్రీనివాస్‌రెడ్డి ఇంటికి వెళ్లి మీకు దోషం ఉందని శనిదోషం పోవాలంటే పూజలు చేస్తామని లేదంటే ప్రాణాలు పోతాయని బెదిరించి తన వద్ద బలవంతంగా తొమ్మిది వేలు తీసుకున్నారు. మరో ఇద్దరి దగ్గర పదకొండు వేయిలు తీసుకున్నారని ఫిర్యాదు రావడంతో ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

కొండగట్టులో పార్కింగ్ రుసుం వసూలు

● అంజన్న భక్తులకు కానున్న భారం ● అభిప్రాయాలు తెలుపాలంటున్న దేవస్థానం అధికారులు

మల్యాల, ఆగస్టు 25: కొండగట్టు అంజనేయస్వామి దేవస్థానం పరిధిలో కొండపైన వాహన పార్కింగ్ రుసుము వసూలుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నారు. దేవస్థానం కార్యాలయం ముందు గల ఖాళీ స్థలంలో ప్రస్తుతం వాహన పార్కింగ్ చేస్తున్నారు. భక్తుల రద్దీ సమయంలో వాహనాల పార్కింగ్‌కు తీవ్ర అసౌకర్యంగా మారుతోంది. భక్తులు ఇబ్బందులు పడుతుండగా పార్కింగ్ సరిగా లేకపోవడంతో ఘాట్‌రోడ్డు, జేఎన్‌టీయూ మార్గంలో రహదారులపైనే వాహనాలను నిలుపుతున్నారు. దీంతో వాహనాల రాకపోకలకు ఆటంకం కలుగుతోంది. దేవస్థానం అధికారులు పార్కింగ్‌కు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయకపోవడం పట్ల భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా తాజాగా అధికారులు పార్కింగ్‌కు రుసుము వసూలు చేయాలని నిర్ణయించడం పట్ల భక్తుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. వాహన పార్కింగ్‌కు సంబంధించి ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారో తెలుపకుండానే పార్కింగ్ రుసుము ప్రవేశపెట్టడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆరు చక్రాల వాహనాలైన బస్సు, లారీకి రూ.50. నాలుగు చక్రాల వాహనాలు కారు, జీపు రూ.40, ఆటోకు రూ.30, ద్విచక్రవాహనాలకు రూ.10గా వాహన రుసుమును అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు రుసుము ప్రవేశపెట్టడంపై దేవస్థానం అధికారులు అభిప్రాయ సేకరణకు కలెక్టరేట్ వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద నోటీస్‌లు పెట్టారు. మెజారిటీ ప్రజలు, భక్తుల అభిప్రాయాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకొని దేవాదాయ కమిషనర్‌కు నివేదిస్తామని ఈవో రామకృష్ణారావు తెలిపారు. కొండపై భక్తులకు వసతి తదితర కనీస వసతులు కల్పించకుండా ఆదాయం పెంచుకొనేందుకు పార్కింగ్ రుసుములు పెట్టడం పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.


కొండపైన భక్తులు నిలిపిన వాహనాలు

తల్లి మందలించిందని కొడుకు ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 25: తల్లి మందలించిందని కొడుకు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కేశపూర్‌లో చోటు చేసుకుంది. కేశపూర్ గ్రామానికి చెందిన లక్కం రాకేష్(16) అనే యువకుడు అదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ అనిల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. రాకేష్ ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. రాకేష్ కొన్ని రోజులుగా కళాశాలకు వెళ్లకుండా చెడు తిరుగుళ్లు తిరుగుతున్నాడు. తండ్రి గల్ఫ్ వెళ్లి కష్టపడుతుంటే రాకేష్ చదువుకోకుండా తిరగడంతో తల్లి మందలించింది. దీంతో మనస్థాపానికి లోనై ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లి హుటహుటిన మెట్‌పల్లి ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మరణించినట్లు ఎస్ఐ తెలిపారు. తల్లి గంగాలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

కథలాపూర్, ఆగస్టు 25 : కొంతకాలంగా మతిస్థిమితం లేక తిరుగుతున్న మారెల్లి భాస్కర్ (30) అనే యువకుడు శుక్రవారం క్రిమిసంహార మందు తాగి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఎస్సై నవీన్ కథనం ప్రకారం... భాస్కర్ అనే యువకుడు కొన్నేళ్లుగా మతిస్థిమితం లేక తిరుగుతున్నాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు. భాస్కరే స్వయంగా అంబులెన్స్‌కు ఫోన్‌చేసి చెప్పగా కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ భాస్కర్ మృతి చెందాడు. మేనమామ నరేందర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై చెప్పారు.

మద్యానికి బానిసై యువకుడి ఆత్మహత్య

కమాన్‌పూర్, ఆగస్టు 25 : మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన కొయ్యడ కుమార్(36) అనే యువకుడు మద్యానికి బానిసై ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, చికిత్స పొందుతూ కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. గత 20 రోజుల క్రితం కొయ్యడ కుమార్ మద్యం తాగి వచ్చి ఇంట్లో భార్య రజితతో గొడవపడటంతో పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో మద్యం మత్తులో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు 108 ద్వారా పెద్దపల్లికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా ఆదివారం మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తంగళ్లపల్లి, ఆగస్టు 25: పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన కూరగాయల విక్రయదారుడు తంగళ్లపల్లి మండలం మండెపల్లి గ్రామం కేసీఆర్‌నగర్‌కు చెందిన గోవింద్ సదానందం(38) చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. కేసీఆర్ నగర్‌కు చెందిన సదానందం గతంలో పవర్‌లూం కార్మికుడిగా పనిచేస్తున్న క్రమంలో అనారోగ్యానికి గురయ్యాడు. సుమారు మూడు లక్షల రూపాయల అప్పు చేసి చికిత్స చేయించారు.

అప్పటి నుంచి సిరిసిల్ల రైతు బజారులో కూరగాయలు విక్రయిస్తూ మద్యానికి బానిసయ్యాడు. మద్యం సేవించి వచ్చిన సదానందంను భార్య నిలదీయడంతో శనివారం పురుగుల మందు తాగాడు. కరీంనగర్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందిన ట్లు మృతుడి భార్య తెలిపింది. మృతుడికి భార్య భాగ్య, కుతురు, కుమారుడు ఉన్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని యువకుడి మృతి

● పొత్కపల్లి, బిజిగిని షరీఫ్ రైల్వే లైన్ల మధ్య మృతదేహం లభ్యం

ఓదెల, ఆగస్టు 25 : మండలంలోని పొత్కపల్లి, బిజిగిరి షరీఫ్ రైల్వే లైన్ల మధ్య ఉన్న 315/36-38 కి.మీ. స్తంభాల వద్ద ఆదివారం గుర్తు తెలియని యువకుడు (35-40ఏళ్లు) రైల్వే పట్టాల మధ్య మృతిచెంది ఉన్నాడు. ఆత్మహత్య చేసుకున్నాడా? లేక ఇతర కారణాలవల్ల మృతిచెంది ఉండవచ్చని జీఆర్‌పి అధికారులు అనుమానాలు వ్యక్తం చేశారు. ఇతని ఒంటిపై పూల నలుపు రంగు చొక్కా, స్కై బ్లూ జీన్ ప్యాంటు ధరించి ఉన్నాడు. అలాగే మృతుని కుడి చేతిపై ఐలవ్‌యు అనే పచ్చబొట్టు ఉంది. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని, మృతదేహాన్ని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. హత్యనా? లేక ఆత్మహత్య అనే విషయం జీఆర్‌పి అధికారుల విచారణ అనంతరం బయటపడే అవకాశాలు ఉన్నాయి. మంచిర్యాల రైల్వే ఎస్సై సుధాకర్ ఆదేశం మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జి.ఆర్.పి.హెడ్‌కానిస్టేబుల్ సంపత్ తెలిపారు. మృతుడి వివరాలు తెలిస్తే ఫోన్ నెం. 8712658596కు సమాచారం అందించాలని హెడ్‌కానిస్టేబుల్ కోరారు.

బీసీ కులగణన తర్వాతే 'స్థానిక' ఎన్నికలు నిర్వహించాలి

● 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి ● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్షహన్మండ్లు

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 25: అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలి బీసీ కులగణన చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు డిమాండ్ చేశారు. ఆదివారం సిరిసిల్ల పట్టణం బీసీ భవనంలో బీసీ రిజర్వేషన్ పితామహుడు బీపీ మండల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీపీ మండల్ చిత్రపటానికి నివాళులర్పించి కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పర్శ హన్మండ్లు మాట్లాడారు. గత ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బీసీ కుల గణను చేసి, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం బీపీ మండల్ కమీషన్ చేసిన సిఫారస్, కృషితోనే విద్యా, ఉద్యోగ రంగాలలో బీసీలకు రిజర్వేషన్లు వచ్చాయని అన్నారు. జనాభ ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లను 27 శాతం నుండి 60 శాతంకు పెంచాల్సి ఉండగా పాలకులు 18 శాతంకు తగ్గించారని ఆరోపించారు. కామారెడ్డి డిక్లేరేషన్ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో బీసీల కులగణన చేసి 42 శాతం రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో ప్రకటించిందన్నారు. బీసీ కుల గణన చేపట్టకుండానే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని తెలంగాణ ప్రభుత్వం ఆలోచనను విరమించుకోవాలని అన్నారు. బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ కుల గణన చేసి బీసీ రిజర్వేషన్లు పెంచిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని ప్రకటిస్తే మరోపక్క ఎన్నికల కమిషన్ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతుందన్నారు. బీసీ కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం వెళ్లాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి చట్టసభలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. బీసీ ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలకు రిజర్వేషన్లు అందినప్పుడే బీపీ మండల్‌కు అసలైన నివాళి దక్కుతుందన్నారు. బీపీ మండల్ స్ఫూర్తితో పోరాటాలకు బీసీలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరవేని మల్లేష్‌యాదవ్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడుక కమలాకర్, విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్, నాయకులు కందుకూరి రామాగౌడ్, ప్రసాద్, శ్రీకాంత్, విజయ్, శ్రీనివాస్, రాజు, కైలాష్, గణేష్ పాల్గొన్నారు.


కేక్‌కట్ చేస్తున్న రాష్ట్ర అధికార ప్రతినిధి పర్షహన్మండ్లు

వాలీబాల్ జాతీయ క్రీడాకారులను గౌరవించుకోవాలి

● ఉమ్మడి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుకిషన్‌రావు

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 25 : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జాతీయ వాలీబాల్ క్రీడాకారులను జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించుకొని గౌరవించుకోవాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎన్నికల అధికారి సిహెచ్ వేణుకిషన్ అన్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణం మినీ స్టేడియం ఆవరణలో రాజన్న సిరిసిల్ల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి చింతకింది శ్యాంకుమార్ అధ్యక్షతన జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. 2020 నుంచి 2024 వరకు జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలు, జిల్లా, ఉమ్మడి జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్లపై సహాయ కార్యదర్శి శ్యాంకుమార్ నివేదికను చదివి వినిపించారు. అనంతరం ఎన్నికల అధికారి వేణుకిషన్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికలను నిర్వహించారు. సభ్యులు జిల్లా అసోసియేషన్ కార్యవర్గంను ఏకగ్రీవరంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా చెన్నమనేని శ్రీకుమార్, ఉపాధ్యక్షులుగా డి లక్ష్మీనారాయణ, వై ప్రసాద్‌రావు, చింతకింది శ్యాంకుమార్, యెల్లండి వేణు, జీ మహేష్, ఎండీ రఫీ, కోల శ్రీనివాస్, జె వెంకటేశ్వర్‌రావు, సంఘస్వామి, ప్రధాన కార్యదర్శిగా అజ్మీరా రాందాస్, కోశాధికారిగా కోడం శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా పీ రాంచంద్రంగౌడ్, సాన బాబు, సిహెచ్ రాజశేఖర్, మాదాసు లక్ష్మణ్, షేక్ గౌస్, జె అజిత్‌రావు, బాపురెడ్డి, బోయిని రవి, ఏ మాధవరెడ్డి, ఎస్ కార్తిక్, కార్యవర్గ సభ్యులుగా అనిల్ గౌడ్, ప్రభాకర్, శ్రీనివాస్, బాలేష్, దేవయ్య, వేణు, లతీఫ్, స్వామి, అజీమ్, రామస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వేణుకిషన్ మాట్లాడుతూ వాలీబాల్ అసోసియేషన్ ఒక కుటుంబంలా కలసి కట్టుగా వాలీబాల్ క్రీడాభివృద్ధికి కృషి చేయాలన్నారు. 15 సంవత్సరాల కాలంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి 80 మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో ఎంపిక కావడంలో ప్రతి ఒక్కరి కృషి ఉందన్నారు. అనంతరం నూతన కార్యవర్గంను ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు సన్మానించారు. రాజన్నసిరిసిల్ల జిల్లా నూతన కార్యవర్గం సభ్యులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు, ఎన్నికల అధికారి, అబ్జర్వర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గిన్నె లక్ష్మణ్, తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ ఎన్నికల అబ్జర్వర్ ఎన్ శ్రీధర్, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, దేవత ప్రభాకర్, గుడ్ల రవి, కోచ్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు వేణుకిషన్‌రావు


సిరిసిల్ల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

అదుపు తప్పి కారు బోల్తా

● తప్పిన ప్రమాదం


తాటిపల్లి- చల్‌గల్ శివారులో అదుపుతప్పి బోల్తాపడిన కారు

జగిత్యాలరూరల్, ఆగస్టు 25: జగిత్యాల రూరల్ మండలంలోని చల్‌గల్-తాటిపల్లి శివారులో జగిత్యాల నిజామాబాద్ ప్రధాన రహదారిపై ఆదివారం కారు అదుపు తప్పి బోల్తాపడింది. నిజామాబాద్ జిల్లా మోతె గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు జగిత్యాల మీదుగా మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటకు కారులో వెళ్తున్నారు. ఈ క్రమంలో డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడంతో చల్‌గల్-తాటిపల్లి శివారులో అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో కారులో ఉన్న ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. పక్కనే ఉన్న వ్యవసాయ బావిలో కారు పడి ఉంటే ప్రాణ నష్టం జరిగేదని స్థానికులు తెలిపారు. వీరిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

కొడిమ్యాల, ఆగస్టు 25: మండలంలోని నల్లగొండ గ్రామంలోని తన మనుమరాలి ఇంట్లో నివాసం ఉంటున్న కాసర్ల లస్మవ్వ(75)ఆదివారం జగిత్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై సందీప్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు.. గొల్లపల్లి మండలం గుట్టలపల్లికి గ్రామానికి చెందిన కాసర్ల లస్మవ్వ, ఆమె మనుమడు కాసర్ల సురేష్ నల్లగొండలోని లెంకల యమున ఇంట్లో నివసిస్తున్నారు. యమున సోదరుడు సురేష్‌ను ఏదో ఒక పని చేసుకోవాలని, ఖాళీగా ఉండకూడదని అనటంతో ఆ విషయాన్ని మనస్సులో పెట్టుకొని యమున నానమ్మ అయిన లస్మవ్వను మనుమడు సురేష్ కర్రతో కొట్టాడు. దీంతో వృద్ధురాలి చేతికి, తలకు గాయాలయ్యాయి. వృద్ధురాలిని చికిత్స నిమిత్తం జగిత్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతురాలి మనుమరాలు యమున ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

యమ ధర్మరాజు ఆలయంలో భరణి నక్షత్ర పూజలు

ధర్మపురి, ఆగస్టు 25: ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి అనుబంధ యమ ధర్మరాజు ఆలయంలో ఆదివారం స్వామి వారలకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భరణి నక్షత్రం సందర్భంగా ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, పాలెపు ప్రవీణ్‌కుమార్‌శర్మ మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు నేరెళ్ల సంతోష్‌కుమార్, ఒద్దిపర్తి కళ్యాణ్ స్వామి వారికి రుద్రాభిషేకం, ఆయుష్యసూక్తం, యమసూక్త పూర్వక అభిషేకం, నిర్వహించారు. రాత్రి వరకు భక్తులు గండ దీపంలో నూనె పోసి స్వామివారలను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు. భరణి నక్షత్రం పురస్కరించుకుని యమధర్మరాజు ఆలయం వద్ద ఆదివారం నిర్వహించిన అభిషేకం, ఆయుష్య హోమం కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పాల్గొన్నారు. ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దర్శనం చేసుకున్నారు. అనంతరం లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శనం చేసుకున్నారు.

● ఆలయ ఆవరణలో భక్తుల సౌకర్యార్థం భక్తుడు సమర్పించిన రెండు 400 లీటర్ల కెపాసిటీ గల వాటర్ కూలర్స్‌ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, మండల ఉపాధ్యక్షులు వేముల రాజేష్, కౌన్సిలర్ జక్కు పద్మ-రవీందర్ పాల్గొన్నారు.


యమ ధర్మరాజు ఆలయంలో పూజలు

'ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చాలి'

మత్స్యకార్మిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఉస్తేం శ్రీనివాస్

సుభాష్‌నగర్, ఆగస్టు 25: ముదిరాజ్‌లను బీసీ-డి నుంచి బీసీ-ఏలో చేర్చాలని కరీంనగర్ జిల్లా మత్స్య కార్మిక సేవా సమితి వ్యవస్థాపక అధ్య క్షుడు ఉస్తేం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మత్స్య కార్మికులకు ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. మత్స్య కార్మికులు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. మత్స్య కార్మికులకు సొసైటీల ద్వారా ఒక్కొక్కరికి రూ.25లక్షల గ్రూపు ఇన్సూరెన్సు ప్రకటించాలని, మత్స్య కార్మికల పిల్లలకు ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. మత్స్య కార్మికులకు ఎలాంటి శిస్తు లేకుండా సొసైటీని ఏర్పాటు చేయాలని, 50 సంవత్సరాలు నిండిన మత్స్య కార్మికులకు నెలకు రూ.5వేలు పింఛన్ ఇవ్వాలని కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు భూమా సంపత్, ప్రధాన కార్యదర్శి నెల్లి శంకర్, ఉపాధ్యక్షులు పెసరి శ్రీనివాస్, గుడెల్ల మల్లేశ్, కుంచం శ్రీనివాస్, చొక్క లక్ష్మయ్య, పిల్లి స్వామి, కరీంనగర్ పట్టణ అధ్యక్షురాలు తునికి వనజ పాల్గొన్నారు.

'ప్రభుత్వ భూములను కాపాడాలి'

సుభాష్‌నగర్, ఆగస్టు 25: రాష్ట్రంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను కాపాడాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను కాపాడడం కోసం హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ కమిటీ ఏర్పాటు చేసి, కబ్జాకు గురైన భూములను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో బడా వ్యాపారులు, సినీ పరిశ్రమకు సంబంధించినవారు, బీఆర్‌ఎస్ నాయకులు విలువైన ప్రభుత్వ భూములను కబ్జా చేశారని ఆరోపించారు. కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు పంచి పెట్టాలని కోరారు. హైదరాబాద్ తరహాలో కరీంనగర్‌లో కూడా హైడ్రా లాంటిది ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు.

ఆస్తి పంపకాల కోసం అంత్యక్రియలు ఆలస్యం

గంగాధర, ఆగస్టు 25: ఆస్తి కేటాయింపుల కారణంగా గంగాధర మండలం ఆచంపల్లికి చెందిన నరేందర్‌రెడ్డి(26) మృతదేహానికి దహన సంస్కారాలు రెండు రోజులు ఆలస్యంగా నిర్వహించారు. నరేందర్‌రెడ్డి ఈ నెల 2న కుటుంబ సమస్యలతో పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నం చేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు హైదరాబాద్ తర లించి చికిత్స అందించగా పరిస్థితి విషమించి శనివారం మృతిచెం దాడు. మృతుడి 8నెలల కూతురు, భార్యకు ఆధారం చూపాలని వారి బంధువులు పట్టుబట్టారు. పంచాయతీ ఎటూ తేలకపోవడంతో శనివారం పోస్టుమార్టంకు తీసుకెళ్లిన నరేందర్‌రెడ్డి మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని ఫ్రీజర్‌లో పెట్టారు. ఇరు కుటుంబ సభ్యుల ఒప్పందం కుదరగా ఆదివారం పోస్టుమార్టం నిర్వహించి ఆచంపల్లిలో దహన సంస్కారాలు నిర్వహించారు.

బఫర్ జోన్ ఆక్రమణలపై దృష్టి సారించాలి

●హైడ్రా పరిధిని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలి
●రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్సీ, ప్రభుత్వవిప్ విజ్ఞప్తి

జగిత్యాల అర్బన్, ఆగస్టు 25: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అమలు చేస్తున్న హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అసెట్స్ ప్రొటెక్షన్ మానిటరింగ్ ఏజెన్సీ (హైడ్రా) చట్టం ద్వారా హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న హుస్సేన్ సాగర్ బఫర్‌జోన్ ఆక్రమణలను ప్రాధాన్యత కలిగిన అంశంగా తీసుకొని, దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలు చేపట్టడం ద్వారా జలాశయాలు ఇంకి పోయి, నీరు లేకుండా పోతుందని, దీంతో వరదల సమయంలో ఇబ్బందులు ఎదుర్కోవడమేకాకుండా భూగర్భ జలాలు అడుగంటుతాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి జంట నగరాల్లో ఆక్రమణల తొలగింపునకు తీసుకున్న నిర్ణయం, హైడ్రా చట్టం, అమలుతో పాటు చైర్మన్‌గా సీఎం రేవంత్ రెడ్డి ఉండడం అభినందనీయం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న సాహసోపేత నిర్ణయంతో జంట నగరాల ప్రజలు, పర్యావరణ ప్రేమికులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. హైడ్రా చట్టం కేవలం జంట నగరాలకే పరిమితం చేయకుండా జిల్లా, పట్టణ కేంద్రాలకు విస్తరింపజేయాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు. ఒక వేళ హైడ్రా పరిధి పెంచలేని క్రమంలో కలెక్టర్, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించి రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపట్టాలన్నారు. కూల్చివేతల అనంతరం వాటికి బఫర్‌జోన్‌కు హద్దులు కేటాయించేలా చొరవ చూపాలన్నారు. ఈ హైడ్రా అంశంపై అసెంబ్లీలో చర్చించాకే సీఎం నిర్ణయం తీసుకున్నారని, ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయం కాదన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని, సెలబ్రిటీలు ఏం అతీతులు కాదన్నారు. ఈ ఆక్రమణల తొలగింపుపై ప్రజల నుంచి మంచి స్పందన ప్రభుత్వానికి వస్తున్నందున రాష్ట్రవ్యాప్తంగా ఈ విధానం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్, బల్దియా చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్, బల్దియా ఫ్లోర్ లీడర్ దుర్గయ్య, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, రేపల్లె హరికృష్ణ, నాయకులు నిషాంత్‌రెడ్డి, చాంద్‌పాషా, జంగిలి అనిల్, మహేష్ తదితరులున్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బొరిగం రాజు


బొరిగం రాజు

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 25: ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కోమటికొండపూర్ గ్రామానికి చెందిన బొరిగం రాజును నియామిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇబ్రహీంపట్నం వ్య వసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం నియమిస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బొరగం రాజును, వైస్ చైర్మన్‌గా అలాలా వెంకటిరెడ్డిని, మార్కెట్ కమిటీ పాలక వర్గ సభ్యులుగా చిట్యాల భూమరెడ్డి, దామెర శ్రీనివాస్, తిప్పిరి అశోక్, రాగుల గణేష్, భూక్య రాజేందర్, భూష రాజేశ్వర్, బాధనకుర్తి భూమన్న, బొల్లవెన శంకర్, గూడ నవ్య, గుమ్మల రమేష్, ఉటూరి ప్రదీప్ కుమార్‌లను సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తమ నియామకానికి సహకరించిన కోరుట్ల నియోజకవర్గ ఇన్ చార్జి జువ్వాడి నర్సింగరావుకు, కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణరా వుకు బొరిగం రాజు కృతజ్ఞతలు తెలిపారు.

రిటైర్డ్ హెచ్‌ఎం ఆత్మీయ సమ్మేళనం


రంగారావును సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

ధర్మపురి, ఆగస్టు 25: పట్టణంలోని జడ్పీహెచ్‌ఎస్ రిటైర్డ్ హెచ్‌ఎం డీఆర్‌కే రంగారావు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ తెలుగు పండితులు మాధ్వాచారి రాంకిషన్ అధ్యక్షత వహించగా ఆయన కొడుకు, గోదావరి మహా హారతి రాష్ట్ర కో-కన్వీనర్ దామెర రాంసుధాకర్‌రావు-సంఘమిత్ర దంపతులు, కుటుంబ సభ్యులు రిటైర్డ్ ఉద్యోగులు, పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రంగారావును పలువురు సన్మానించారు. అనంతరం రంగారావు విద్యాభివృద్ధి కోసం అందించిన సేవలను కొనియాడారు. తమకు విద్య నేర్పి మంచి స్థాయికి తీసుకెళ్లిన గురువుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు ధర్మారావు, కొరిడె శంకర్, దత్తాత్రి, నూగూరి విద్యాసాగర్, కాకెర గోపాల్, సురేందర్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు దూస రాజేశ్వర్, భీమయ్య, నర్సయ్య, సురేందర్‌కు మార్, లక్ష్మిరాజం, రాజమహేందర్, వెంకటరమణ పాల్గొన్నారు.

బీసీల వెలుగురేఖ బీపీ మండల్

టీబీసీ జేఏసీ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్

జగిత్యాల అర్బన్, ఆగస్టు 25: బీసీలకు రిజర్వేషన్‌లు కల్పించి సమాజంలో ఆత్మగౌరవంతో జీవించేలా రాజ్యాంగ ఫలాలు అందించేందుకు కృషి చేసిన బీసీల వెలుగు రేఖ బీపీ మండల్ అని టీబీసీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు. బీపీ మండల్ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 27శాతం రిజర్వేషన్ ఫలాలు అందుతున్నాయంటే అది మండల్ చొరవే అన్నారు. కుల గణన జరిగితే బీసీలకు మేలు జరుగుతుందని ప్రభుత్వం బీసీ కులగణనకు అసెంబ్లీలో తీర్మాణాన్ని చేయడం హర్షణీయమన్నారు. నాయకులు విజ య్, లక్ష్మణ్, శివప్రసాద్, జలజ, పద్మ, విజయ, లక్ష్మీ, భూమాచారి తదితరులున్నారు.

రోడ్డును మరమ్మతు చేసిన యువకులు

కొడిమ్యాల, ఆగస్టు 25 : మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు కోనాపూర్ గ్రామంలోకి వెల్లె ముందున్న లో లేవెల్ కల్వర్ట్ వాగు నీటి ప్రవాహంతో గుంతలమయంగా మారింది. దీంతో గ్రామస్తులకు ఇతర గ్రామాలకు రాకపోకలు సాగించడం కష్టంగా మారింది. గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఉప సర్పంచు దూమాల నర్సయ్య మరి కొంతమంది యువకులు చొప్పదండి ఎమ్మెల్యే డా.. మేడిపల్లి సత్యంకు రోడ్డు మరమ్మతు విషయం తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆదివారం రోడ్డు మరమ్మతు పనులను చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తోకల శ్రవణ్, పులి అంజయ్య, విజయ్, తిరుపతి, దుర్గయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భూనిర్వాసితుల నిరసన

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 25 : మండలంలోని వెల్లుల్ల గ్రామ ఎన్‌హెచ్ 63 భూనిర్వాసితులు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం వినతిపత్రాన్ని అందజేసి నిరసన వ్యక్తం చేశారు. విలువైన భూములు బైపాస్‌కు పోతున్నవి బహిరంగ మార్కెట్ విలువను చెల్లించాలని ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించాలని, లేకుంటే కలిసికట్టుగా ఉద్యమిస్తామన్నారు. అంబేద్కర్‌కు వినతిపత్రం ఇచ్చిన వారిలో మారు మురళీధర్ రెడ్డి, నాగులపల్లి చిన్న గంగారెడ్డి, సార్ల రవి, నర్సారెడ్డి ఉన్నారు.

ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు విజయవంతం చేయాలి

వెల్గటూర్, ఆగస్టు 25: వచ్చే నెల 3 నుండి నిర్వహించే మండల స్థాయి ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) పోటీలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని ఎంఈవో జమునా దేవి, మండల కన్వీనర్ పీడీ భూమేష్ పిలుపునిచ్చారు. వెల్గటూర్ జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో వచ్చే నెల 3 నుంచి 5వ తేదీ వరకు ఎస్‌జీఎఫ్ క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 3న బాలికలకు అండర్ 14, అండర్ 17 విభాగాలలో కబడ్డీ, ఖో-ఖో వాలిబాల్ పోటీలు, 4న బాలురకు అండర్ 14, అండర్ 17 విభాగాలలో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. 5న అండర్ 14, అండర్ 17 బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తామన్నారు.

'ప్రభుత్వ భూములను కాపాడాలి'

సుభాష్‌నగర్, ఆగస్టు 25: రాష్ట్రంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను కాపాడాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను కాపాడడం కోసం హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ కమిటీ ఏర్పాటు చేసి, కబ్జాకు గురైన భూములను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో బడా వ్యాపారులు, సినీ పరిశ్రమకు సంబంధించినవారు, బీఆర్ఎస్ నాయకులు విలువైన ప్రభుత్వ భూములను కబ్జా చేశారని ఆరోపించారు. కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు పంచి పెట్టాలని కోరారు. హైదరాబాద్ తరహాలో కరీంనగర్‌లో కూడా హైడ్రా లాంటిది ఏర్పాటు చేయాలని కోరారు.

పాఠశాలల్లో ఆకట్టుకున్న కృష్ణాష్టమి వేడుకలు


జ్యోతి స్కూల్‌లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు


మానస స్కూల్‌లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

జగిత్యాల అర్బన్, ఆగస్టు 25: పట్టణంలోని స్థానిక జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పాఠశాల డైరెక్టర్ బియాల హరి చరణ్‌రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వాపర యుగంలో జన్మించిన శ్రీకృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలిచారన్నారు. పిల్లల్లో భక్తిభావన పెంపొందిస్తూ, చారిత్రక అంశాలను, కథలను, తెలియజేయాలనే తలంపుతో ఈ వేడుకలను నిర్వహించామన్నారు. తమ పాఠశాలలో ప్రతియేటా భగవద్గీతా పారాయణ తరగుతులు సైతం నిర్వహిస్తున్నామన్నారు. ఈ వేడుకల సందర్భంగా విద్యార్థులచే ప్రదర్శించబడిన పలు నృత్యప్రదర్శనలతో పాటు, శ్రీకృష్ణుడు, రాధా, గోపికల వేషధారణ ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్‌లు శ్రీధర్‌రావు, మౌనికరావు, అజితరావు, రజితరావుతో పాటు ఉపాధ్యాయ బృందం, పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

●జిల్లా కేంద్రంలోని కరీంనగర్ రోడ్‌లో గల మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఆదివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు గోపిక, శ్రీకృష్ణుని వేషధారణలతో చిన్నారులు సందడి చేశారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రజితరావు, డైరెక్టర్లు శ్రీధర్‌రావు, హరిచరణ్‌రావు, మౌనికరావుతో పాటు ఉపాధ్యాయులు, పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవదుర్గ సేవా సమితి కార్యవర్గం

రాయికల్, ఆగస్టు 25: పట్టణంలోని మార్కండేయ నగర్ శ్రీ నవదుర్గ సేవా సమితి కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గంట్యాల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా మోర చైతన్యలు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా జోపువర్ మాధవ్, శ్రీరాముల సాయికిరణ్, సంయుక్త కార్యదర్శులుగా అంకం శ్రీకాంత్, అనుమల్ల సాయి, ప్రచార కార్యదర్శిగా బొమ్మకంటి నవీన్, ప్రచార సభ్యులుగా మ్యాకల భాను, భీమనాతి రాహుల్, గట్టు నవీన్ కుమార్, సూతహరి విజయ్, నరంశెట్టి మనోజ్, బూర్ల గణేష్, సుంటిగీకర్ భారత్, పెరుమల్ల శేఖర్ లను ఎన్నుకున్నారు. అలాగే గౌరవ సలహాదారులుగా ముంజ సుజీత్, గొల్లవత్తిని భారత్, గట్టు వినయ్, సాంబారు రంజిత్, రాచకొండ సురేష్, భూమేష్‌లను ఎన్నుకున్నారు.

మృతుడి కుటుంబానికి మిత్రుల సాయం

మల్యాల, ఆగస్టు 25: మండలంలోని ముత్యంపేటకు చెందిన మ ల్యాల గంగాధర్ అనే యువకుడు గత నెల రోజుల క్రితం మృతి చెందగా అతని కుటుంబసభ్యులకు తన పదవ తరగతి మిత్రులు ఆది వారం ఆర్థిక సహాయం అందించారు. ఈ మేరకు రూ.23,516 నగదును గంగాధర్ భార్య, తల్లికి అందజేశారు. ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

కుంగ్‌ఫూలో పతకాలు సాధించిన రాయికల్ విద్యార్థులు


పతకాలతో విద్యార్థులు

రాయికల్, ఆగస్టు 25: కరీంనగర్ పట్టణంలోని రెవెన్యూ గార్డెన్‌లో రాష్ట్ర స్థాయి ఓపెన్ టు ఆల్ స్టైల్స్ కుంగ్‌ఫూ అండ్ కరాటే ఛాంపియన్‌షిప్-2024 పోటీల్లో రాయికల్ పట్టణానికి చెందిన విద్యార్థులు పతకాలు సాధించారు. కరాటే మాస్టర్లు కనుక ప్రభాకర్, కనుక ప్రవీణ్‌ల వద్ద శిక్షణ పొందిన విద్యార్థులు ముక్కెర శ్రీచందన, గంగాధరి హన్సీత్, కండ్లపల్లి శశాంక్, చెందోలి ప్రణీత, పెరుమండ్ల విహారిలు బంగారు పతకాలు సాధించారు. అలాగే వేల్పుల సాత్విక్, యశోద సాహిత్య, పెరుమాండ్ల విశ్వశ్రీలు వెండి పతకాలు, ఇంద్రాల చైత్రిక, వే ల్పుల ప్రహర్షిత, స్తంభం నిత్యలు రజత పత కాలు సాధించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ హరికృష్ణ పాల్గొన్నారు.

మెట్‌పల్లి కోర్టు కాంప్లెక్స్ నిధులు కేటాయించాలని మంత్రికి వినతి

మెట్‌పల్లి, ఆగస్టు 25(ఇబ్రహీంపట్నం): మెట్‌పల్లి నూతన కోర్టు కాంప్లెక్స్‌కు నిధులు కేటాయించాలని కోరుతూ ఆదివారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లింబాద్రి మాట్లాడుతూ నిధులు మంజూర్ చేయాలని మంత్రికి విన్నవించగా సానుకులం గా స్పందించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వినయ్, తుల రాజేందర్, రాజారాం, సుమలత, నర్సయ్య, రమేష్‌లు ఉన్నారు.

ఘనంగా ఎంపీ ధర్మపురి అర్వింద్ జన్మదిన వేడుకలు



రక్తదానం చేస్తున్న బీజేపీ నాయకులు

మెట్‌పల్లి, ఆగస్టు 25(ఇబ్రహీంపట్నం): నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ జన్మదిన వేడుకలను ఆదివారం బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బీజేపీ పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో రాధే బ్లడ్ బ్యాంక్‌లో రక్తదాన శిబిరం నిర్వహించి రక్తదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ రఘు, నాయకులు చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, దొనికెల నవీన్, శ్రీనివాస్, మీనా, రమేష్, కోరుట్ల రాజు, శ్రీకాంత్, మహేష్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: నిజామాబాద్ ఎంపీ అర్వింద్ జన్మదిన వేడుకలను ఆదివారం బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఇబ్రహీంపట్నం కొత్త బస్టాండ్‌లో సంబరాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బాయి లింగారెడ్డి, బీజేపీ నాయకులు బద్దం శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, రాజన్న పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్ : మండలంలోని ఆయా గ్రామాల్లో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ జన్మదిన వేడుకలను ఆదివారం బీజేపీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. వేంపేట గ్రామంలో బీజేపీ గ్రామశాఖ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ నలిమెల నర్సింహారెడ్డి మాట్లాడుతూ అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది చిన్నారులకు హార్ట్ సర్జరీలు చేయించి చిన్న పిల్లలకు ప్రాణదాతగా నిలిచారని, బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా ఎంతో మంది కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తులసి శ్రీనివాస్, నల్ల చిన్న రాజారెడ్డి, గడ్డం సాయిరెడ్డి, భూమేశ్వర్‌గౌడ్, గంగారెడ్డి, పండరి, సంజీవ్ ఉన్నారు.

మల్లాపూర్ : నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ జన్మదిన వేడుకలను ఆదివారం మల్లాపూర్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. బీజేపీ కార్యాలయంలో కేక్ కట్ చేసినారు. స్వీట్లు పంపిణీ జరిపారు. జరిపిన జన్మదిన వేడుకల్లో రాజ్‌కుమార్, ఎర్ర లక్ష్మి, లవంగ శివ, నర్సారెడ్డి, రాజు, శాంతక్క, రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి బస్టాండ్‌లో పోలీసుల ముమ్మర తనిఖీలు

●మహారాష్ట్ర నుంచి జిల్లాకు గంజాయి తరలిస్తున్నారనే సమాచారం
● అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు : మెట్‌పల్లి డీఎస్పీ


బస్టాండ్ తనిఖీలు నిర్వహిస్తున్న మెట్‌పల్లి డీఎస్పీ, సీఐ

మెట్‌పల్లి, ఆగస్టు 25(ఇబ్రహీంపట్నం): మహారాష్ట్ర నుంచి జగిత్యాల జిల్లాకు గంజాయి తరలిస్తున్నారనే సమాచారంతో మెట్‌పల్లి పోలీసులు ఆదివారం పట్టణంలోని కొత్త బస్టాండ్‌లో, రద్దీగా ఉండే ప్రాంతాలలో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు నేతృత్వంలో మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్‌ఐలు తనిఖీలు చేపట్టారు. డీఎస్పీకి అందిన పక్కా సమాచారం మేరకు జగిత్యాల నుంచి బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ టీంలను రప్పించి మహారాష్ట్ర నుంచి ఆర్టీసీ బస్సులు, కార్గోలలో గాంజాయిని తెస్తూ జిల్లాలో అమ్మకాలు సాగిస్తున్నారనే సమాచారంతో నిజామాబాద్, నిర్మల్ నుంచి మెట్‌పల్లి వస్తున్న బస్సులను, ఇతర వాహనాలను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత భావం దృష్ట్యా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. యువత చెడు అలవాట్లకు గురి కాకుండా, విద్యార్థులు సరైన మార్గంలో నడవాడినికి గంజాయిని పూర్తిగా నిర్మూలించేదుకు పటిష్ఠ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణంలో, గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజా తరలిస్తే ప్రజలు సమాచారం ఇవ్వాలని ప్రజలు ఎవరు భయపడవద్దని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. తనిఖీలలో ఎటువంటి గంజా పట్టుబడలేదన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి,ఎస్‌ఐలు చిరంజీవి, అనిల్, రాజు, కిరణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

కోరుట్ల, ఆగస్టు 25 : పట్టణంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో పాటు వివిధ శాఖలలో పని చేస్తున్న ఉద్యోగులను అలి ఫౌండేషన్ సభ్యులు సన్మానించి అభినందించారు. వివిధ పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించి ఫౌండేషన్ తరపున ప్రశంసా పత్రం అందించారు. అదే విధంగా ఉద్యోగాలలో రాణిస్తున్న యువకులను పూలమాలలు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మసూద్ అలీ, మౌలానా అహ్మద్ అబ్దుల్లా ఖాస్మీ, ఖదీర్, ముజాఫర్ అహ్మద్ సజ్జు, కరీమెద్దిన్, రహీం, నజీబోద్దిన్ పాల్గొన్నారు.

శిథిల తరగతి గదుల కూల్చివేత


శిథిలమైన తరగతి గదులను కూల్చుతున్న జేసీబీ

మల్యాల, ఆగస్టు 25: మండలంలోని తాటిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల శిథిల తరగతి గదులను ఆదివారం అధికారులు కూల్చివేయించారు. ఈ నెల 1న ఆంధ్రజ్యోతిలో శిథిల భవనం.. విద్యార్థులకు సంకటం శీర్షికన ప్రచురితం అయిన కథనంతో కలెక్టర్ సంబంధిత విద్యాశాఖ అధికారులకు, ఎంపీడీవోకు కూల్చివేయాలని ఆదేశించారు. దీంతో స్థానిక నాయకుల సహకారంతో ఆ భవనాన్ని పూర్తిగా నేలమట్టం చేశారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

రైతు మహాధర్నాలో పాల్గొనాలి

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 25: ఈ నెల 29న మెట్‌పల్లి పట్టణంలోని పాత బస్టాండ్‌లో నిర్వహించనున్న అఖిల పక్షం రైతు మహాధర్నాలో డివిజన్‌లోని రైతులు అందరు అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా రైతు సంఘం నాయకులు బద్దం శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ఇబ్రహీంపట్నంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బేషరతుగా 2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతుల డిమాండ్లను పరిష్కరించేందుకు రైతులు పార్టీలకతీతంగా మహాధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మామిడి నారయణరెడ్డి, గూడ ఎలిసె పాపన్న, నర్సారెడ్డి పాల్గొన్నారు.

నియామకం

మల్యాల, ఆగస్టు 25: చొప్పదండి నియోజకవర్గ కొరివి కృష్ణస్వామిముదిరాజ్ సేవా సమితి ఇన్‌చార్జిగా మల్యాల మండల కేంద్రానికి చెందిన నీలం రవి ముదిరాజ్‌ను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు పిట్ల నగేష్ ఆదివారం నియామపకపు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ముదిరాజు హక్కుల సాధనకు కృషి చేస్తానని అన్నారు. నీలం రవి నియామకం పట్ల మండలంకు చెందిన పలువురు ముదిరాజు కులస్తులు అభినందనలు తెలిపారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

గొల్లపల్లి, ఆగస్టు 25: మండల కేంద్రంలో పలువురు కుటుంబసభ్యులను ఆదివారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డితో కలిసి పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన ముస్కు శ్యాంసుందర్ రెడ్డి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని, రాపెల్లి గ్రామానికి చెందిన చిర్ర తిరుమల, మారంపల్లి అమ్మాయిలు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. వారి వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భీమ సంతోష్, మాజీ సర్పంచ్ రేవెల్లి సత్యనారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షుడు నేరెళ్ల మహేష్ పాల్గొన్నారు.

బీర్‌పూర్: మండలంలోని రేకులపల్లి గ్రామానికి చెందిన జక్కినపల్లి శ్రీనివాసరావ్‌ను జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆదివారం పరామర్శించారు. శ్రీనివాసరావ్ రెండు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆస్పత్రికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

భీమారం, ఆగస్టు 25: మండలంలోని కమ్మరిపేట గ్రామంలో ఆదివారం అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజలకు సైబర్ నేరాలు, వాటి మోసాలపై మేడిపల్లి పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. కొత్త వ్యక్తుల నుంచి ఫోన్‌లు వచ్చినా, ఓటీపీ గురించి అడిగినా వెంటనే అప్రమత్తమై స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. మోసం జరిగిన వెంటనే 1930కి కాల్ చేసి సమాచారం తెలియజేయాలన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

భీమారం, ఆగస్టు 25: మండల కేంద్రానికి చెందిన లింగాల వనిత, మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన అయిలేని రవీందర్‌రావులు ముఖ్యమంత్రి సహాయ నిధికి మంజూరు చేసుకోగా ఒక్కొక్కరికి రూ.60 వేల చెక్కు మంజూరయ్యాయి. వారికి వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు ఆదివారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బక్కూరి నరేష్, నిజాముద్దీన్, పల్లి భీమయ్య, సంజీవ్, ప్రభాకర్, ప్రశాంత్, స్వామిరెడ్డి, వెంకట్‌రెడ్డి, శంకర్ గౌడ్, రఘు, మనోజ్, ప్రమోద్‌రావు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల చేయూత

కోరుట్ల రూరల్, ఆగస్టు 25 : మండలంలోని మోహన్‌రావుపేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు తమ బ్యాంచ్‌కు చెందిన విద్యార్థికి ఆర్థిక చేయూతను అందించారు. 2000-01 సంవత్సంరలో 10వ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు తమ తోటి విద్యార్థి కేసరి శంకర్ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలు అయి రెండు కాళ్లు విరిగిపోయి నడువలేని స్థితిలో ఉన్న విషయంను తెలుసుకోని అతనికి రూ. 47,200 నగదును ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పెగడపల్లి, ఆగస్టు 25 : పరిసరాలు పరిశుభ్రతతో వ్యాధులు దరి చేరకుండా ఉండవచ్చని, ప్రతి ఒక్కరు శ్రమదాన కార్యక్రమాలలో భాగ స్వాములై పరిసర ప్రాంతం ఆహ్లాదకర వాతావరణం నెలకొనేలా చూడాలని పెగడపల్లి ఎస్ఐ రవికిరణ్ పేర్కొన్నారు. పెగడపల్లి పోలీస్ స్టేషన్, సిబ్బంది క్వార్టర్స్ పరిసర ప్రాంతంలో ఎస్ఐ రవికిరణ్ ఆధ్వ ర్యంలో ఆదివారం పోలీసులు శ్రమదాన కార్యక్రమం నిర్వహించి పిచ్చి మొక్కల తొలగింపు, నీటి నిల్వలు లేకుండా చదును లాంటి పనులు చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సత్తయ్య, సిబ్బంది సంపత్, రవీందర్, ఎల్లయ్య, తిరుపతి, రాజేష్, రమ, మమత, వెంకటేష్ పాల్గొన్నారు.